మాతృమూర్తి యువజన సేవా సంఘం ఉదారత

విశాలాంధ్ర-కవిటీ: కవిటి మండలం తొత్తిడిపుట్టుగ గ్రామానికి చెందిన నిరుపేద పొడియ జమున కుటుంబానికి కుసుంపురం మాతృమూర్తి యువజన సేవా సంఘం సభ్యులు ఆర్థిక సహాయాన్ని అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా గురువారం తొత్తిడిపుట్టుగ గ్రామానికి చేరుకొని పండగ పూట ఆ కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సహాయం అందించారు. సంఘం గౌరవ సభ్యులు బత్తిని గోపాలరావు (ఎన్ఆర్ఐ) నెలకు సరిపడా నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలక శ్రీను, సంఘం సభ్యులు మోహన్, చలపతి, ప్రదీప్, రమేష్, గ్రామస్థులు, యువత పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా నిమ్మాడ క్యాంప్ కార్యాలయం ప్రాంగణంలో నూతన సంవత్సర వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. అభిమానులు, కార్యకర్తలతో కిక్కిరిసిపోయింది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, మాజీ పీఏసీఎస్ అధ్యక్షులు కింజరాపు హరివరప్రసాద్‌కు జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు. ఏటా ఆనవాయితీగా ఆంగ్ల సంవత్సరం ఆరంభంలో నిమ్మాడకు తరలివచ్చి కింజరాపు కుటుంబానికి శుభాకాంక్షలు తెలియజేయడం ఓ సంప్రదాయంగా కొనసాగుతోంది. అభిమానుల భారీ రాక నేపథ్యంలో పోలీసులు ముందస్తు భద్రతా చర్యలు చేపట్టారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ మహేశ్వర్ రెడ్డి, జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, రెవెన్యూ డివిజన్ అధికారులు, ఉద్యోగ సంఘాల నాయకులు, శాసన సభ్యులు గొండు శంకర్, గౌతు శిరీష,బెందాలం అశోక్, మామిడి గోవిందరావు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వేల సంఖ్యలో వచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

రణస్థలం: నిమ్మాడలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడుకి కూటమి నాయకులతో కలిసి ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు గురువారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

కొత్తూరు: మండల కేంద్రం కొత్తూరులో లోతుగెడ్డ స్వగృహంలో 2026 నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. టీడీపీ నాయుకులు వైస్ ఎంపీపీ లోతు గెడ్డ తులసి వర ప్రసాద్‌రావుకు పలువురు నూతన సంత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో పాతపట్నం నియోజకవర్గంలో నాయకులు, మండల పరిషత్ సిబ్బంది, టీడీపీ కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో లోతుగెడ్డ తులసి వరప్రసాద్‌రావును కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. లోతుగెడ్డ మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం మన జీవితాల్లో ఆరోగ్యం, ఆనందం, ఆశలు, విజయాలు నింపాలన్నారు. ఈ కొత్త ఏడాదిలో అందరి సహకారంతో పెద్దల ఆశీర్వాదాలతో ప్రజలకు సేవ చేయడానికై మరింత అంకితభావంతో తన వంతు కృషి చేస్తానన్నారు.

ఎల్ఎన్ పేట : పాతపట్నం వైసీపీ కార్యాలయం వద్ద మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతిని 5 మండలాల నాయకులు కార్యకర్తలు, అభిమానులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. రాజకీయ ప్రముఖులు, అధికారులు కలిసి పుష్పగుచ్చాలు, మొక్కలతో పాటు దుశ్శాలువలు, మిఠాయిలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఎల్ ఎన్ పేట ఎంపీపీ రెడ్డి జ్యోతిలక్ష్మి, ప్రత్యేక ఆహ్వానితులు రెడ్డి రామారావు ఇంటి వద్ద మండల నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని పుష్పగుచ్చాలతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

హిరమండలం వైస్ చైర్మన్ కొవిలాపు కృష్ణమాచారికి మొరగడలోయ గ్రామస్తులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రైతుల సంక్షేమానికి అంకితభావంతో పని చేస్తున్న మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌కు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, గిరిజనులు పాల్గొన్నారు.

పాతపట్నం నియోజకవర్గంలోని ప్రతిఒక్కరికి మేలు జరగాలని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. పాతపట్నం టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల టీడీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

కవిటి: కవిటి మండలంలోని ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్ తన క్యాంపు కార్యాలయం రామయ్యపుట్టుగ, బల్లిపుట్టుగలో వైసిపి సమన్వయకర్త, జడ్పీ చైర్పర్సన్ విజయమ్మ, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ నివాసం వద్ద వారికి, ఎంఎల్సి నర్తు రామారావు నివాసం కొత్తపుట్టుగలో, సిలగాంలోని మండల అధ్యక్షులు కడియాల పద్మ ప్రకాష్ నివాసం వద్ద అభిమానులు, కార్యకర్తలు, ఉద్యోగులు చేరుకొని నాయకులకు పుష్పగుచ్చాలు, మిఠాయిలు అందజేసి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. బల్లిపుట్టుగలో మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ నివాసం వద్ద జెడ్పి చైర్పర్సన్ పిరియ విజయ సాయిరాజ్ అభిమానులు, కార్యకర్తలు మధ్య కేక్ కట్ చేసి అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయం కొత్త పుట్టుగలో నర్తు రామారావు చేతుల మీదుగా అభిమానులు, కార్యకర్తలు నడుమ కేక్ కట్ చేసి అందరికి శుభాకాంక్షలు తెలిపారు. సిలగాంలో ఎంపీపీ కడియాల పద్మ ప్రకాష్, కవిటి సర్పంచ్ పూడి లక్ష్మణరావులకు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో ఆయా పార్టీల కార్యకర్తలు, అభిమానులు, అధికారులు పాల్గొన్నారు.

ఎచ్చెర్ల: మండలంలో నూతన సంవత్సర వేడుకలు గురువారం సందడిగా జరిగాయి. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీలో వీసీ ప్రొఫెసర్ కేఆర్ రజని కేకును కట్ చేశారు. వర్సిటీ బోధనాబోధనేతర సిబ్బంది వీసీని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మండలం ఎస్ఎంపురం గ్రామంలో డీసీఎంఎస్ చైర్మన్ చౌదరి అవినాష్, జిల్లా టీడీపీ మాజీ అధ్యక్షుడు చౌదరి నారాయ ణమూర్తి, జడ్పీ మాజీ చైర్పర్సన్ చౌదరి ధనలక్ష్మిలను కూటమి నేతలు, అధికారులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

నరసన్నపేట: నూతన ఆంగ్ల సంవత్సరంలో నియోజకవర్గంలోని ప్రజలందరి జీవితాల్లో అద్భుతాలు జరగాలని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. గురువారం నియోజకవర్గంలోని పోలాకి మండలం, మబుగాం గ్రామంలోని ఎమ్మెల్యే, రమణమూర్తి స్వగృహంలో ఉదయం 7గంటల నుండి నియోజకవర్గంలోని టిడిపి కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, అధికారులు శుభాకాంక్షలు తెలియచేసేందుకు పెద్ద ఎత్తున పోటెత్తారు. ఈ సంధర్భంగా అభిమానులు, శ్రేయోభిలాషులు మధ్య ఎమ్మెల్యే, కేక్ కట్ చేశారు. ఎమ్మెల్యే, రమణమూర్తిని కలిసిన వారిలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులుతో పాటు నరసన్నపేట నియోజకవర్గ తహాశీల్దార్‌లు, ఎంపిడివోలు, పలు ఇంజనీరింగ్ అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల ప్రతినిధులు, పలు దేవాలయాల వేద పండితులు హాజరైనారు.

టెక్కలి: నా జీవితం ఉన్నంతవరకు ప్రజల కోసమే అంకితమని వైసిపి ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని టెక్కలి సమీపంలో ఉన్న దువ్వాడ పార్టీ కార్యాలయంలో గురువారం నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోని ఎక్కడికి వెళ్లినా తెలుగు ప్రజలు నన్ను ఆదరించిన అభిమానాన్ని మా ఆఖరి నిమిషం వరకు మరిచిపోలేనని అన్నారు. ఎన్ని సమస్యలు వచ్చినా ప్రజలకు అండగా ఉంటూ ధైర్యాన్ని కల్పిస్తానని భరోసా కల్పించారు. ప్రజల కోసం ఎన్ని పోరాటాలకైనా నేను సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ఇతర రాష్ట్రా, జిల్లా నలుమూలల నుండి వచ్చిన తమ అభిమానులకు నవ్వుతూ పలకరిస్తూ దువ్వాడ శ్రీనివాస్ మాధురీ లు స్వాగతం పలికారు. అనంతరం పార్టీ శ్రేణులు మరియు అభిమానులతో కలిసి కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా హిందూ సమ్మేళనం

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్: ఆర్ఎస్ఎస్ వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని నగరంలోని విశాఖ హెచ్‌బీ కాలనీ షిర్డీసాయిబాబా మందిరంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన షిర్డీసాయిబాబా సేవా సత్సంగం చైర్మన్ డాక్టర్ మధుకర్ మాట్లాడుతూ హైందవ సమాజం అభివృద్ధి చెందాలని, సామాజిక సేవా కార్యక్రమాల్లో కీలకపాత్ర పోషించాలన్నారు. గురజాడ విద్యా సంస్థల డైరెక్టర్, సేవా భారతి సంయుక్త కార్యదర్శి జి.సంయుక్త మాట్లాడుతూ హైందవ సమాజం ప్రతి ఒక్కరి అభ్యున్నతి కోసం పని చేస్తుందని, సమాజ వికాసానికి దోహదపడే కార్యక్రమాలు చేపడుతుందన్నారు. షిర్డీసాయిబాబా మందిరం ప్రధాన అర్చకులు రేజేటి శ్రీనివాసాచార్యులు, మందిరం ట్రెజరర్ ఇప్పిలి భవానీ, బంగార్రాజు, శేఖర్, ప్రసాద్, వడ్డి వెంకట్ పాల్గొన్నారు.

గ్రీన్ పలాస.. క్లీన్ పలాస..: బోనెల

విశాలాంధ్ర-పలాస: నూతన ఆంగ్ల సంవత్సరాది సందర్భంగా గురువారం పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషను గ్రీన్ ఆర్మీ, ఏపీ ఎన్జీవోస్ అధ్యక్షులు బోనెల గోపాల్ కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరం సందర్భంగా పలాస ప్రజలందరూ పర్యావరణం కోసం మొక్కలు నాటాలని, అలాగే ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెంటికోట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సునీల్ కుమార్, డాక్టర్ మౌనిక, ఏఎంసీ చైర్మన్ మల్లా శ్రీనివాసరావు, ఇరిగేషన్ అధికారి పొట్నూరు శ్రీనివాసరావు, ఐసీడీఎస్ అధికారి యు.లత కామేశ్వరరావు, ఎన్జీవో నాయకులు, ఐసిడిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-కవిటీ: ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో ఏపీటీఎఫ్ చేస్తున్న సేవలు చిరస్మరణీయమని మండల విద్యాశాఖ అధికారి ధనుంజయ మజ్జి అన్నారు. ఈ మేరకు గురువారం నూతన సంవత్సరం సందర్భంగా ఏపీటీఎఫ్ 1938 సంఘం 2026 సంవత్సరం క్యాలెండర్‌ను మండల విద్యాశాఖ అధికారి ధనుంజయ మజ్జి ఆవిష్కరించారు. ఈ నూతన సంవత్సరంలో విద్యారంగం మరింత అభివృద్ధి చెందాలని అందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ మండల అధ్యక్షులు బల్ల ధర్మారావు, గౌరవాధ్యక్షులు కే.రంగారావు, జిల్లా అధ్యక్షులు ఎస్.రాజ బాబు, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు మొర్రి గోపి, రిటైర్డ్ ఉపాధ్యాయులు మొగిలిపురి ధిల్లీశ్వరరావు, సీనియర్ కార్యకర్తలు రామచంద్రరావు, జయ రామ్, రఘునాథ్ పాణిగ్రహి, జగన్నాథ దల్లై, సాయిరాజ్, చంద్రశేఖర్, నల్ల సుజాత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లాడే శ్రీకృష్ణ, బలరాంల ఉదారత

విశాలాంధ్ర-హిరమండలం: మండల కేంద్రమైన హిరమండలం మేజర్ పంచాయతీ పెరికి వీధికి చెందిన టీడీపీ నాయకులు లాడే శ్రీకృష్ణ, లాడే బలరాం సోదరులు హిరమండలం మేజర్ పంచాయతీకి చెందిన టీడీపీ కార్యకర్తలు పల్లి నారాయణరావు కుటుంబానికి, హిరమండలం అంగూరు వీధికి చెందిన పోతుమల్ల అప్పారావు కుటుంబానికి 10 వేల చొప్పున 20 వేల రూపాయల ఆర్థికసాయాన్ని అందజేశారు. పాత పట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఆదేశాలు మేరకు హిరమండలం మేజర్ పంచాయతీకి చెందిన టీడీపీ కార్యకర్తలకు కష్టకాలంలో అండగా ఉండి వారికి ఆర్థిక సాయాన్ని అందజేసినట్లు లాడే బ్రదర్స్ తెలిపారు. కార్యక్రమంలో తట్ల మోహన్, లొట్టి నాగరాజు, చిందిరి అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

జనసేన క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : జనసేన సిద్ధాంతాలు, అధినేత పవన్ కళ్యాణ్ భావజాలం ఆదర్శంగా జనసేన ఉన్నతికి తాను పాటుపడుతున్నానని రాష్ట్ర జనసేన జాయింట్ సెక్రటరీ తిప్పన దుర్యోధన అన్నారు. గురువారం జనసేన పార్టీ ఆధ్వర్యంలో కమలమ్మ కాంప్లెక్స్‌లో జనసేన క్యాలెండర్‌ను ఆయన ఆ పార్టీ మత్స్యకార విభాగ సంయుక్త కార్యదర్శి రవి బెహరా, మండల పార్టీ అధ్యక్షురాలు దుర్గాశి నీలవేణి తదితరులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పార్టీ స్థాపన నుండి అధినేత ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తునే ఉన్నారని, అతని స్ఫూర్తితో రాష్ట్రంలో యువత చాలా చోట్ల ప్రశ్నించడం అలవర్చుకున్నారని, పార్టీ శ్రేణులు క్షేత్ర స్థాయిలో ప్రజలతో మమేకమై కొత్త సంవత్సరంలో పార్టీకి మరిన్ని విజయాలు దక్కేలా పని చేయాలని కోరారు. కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

జనసంద్రంగా సముద్ర తీరం

విశాలాంధ్ర-కవిటీ: కవిటి మండలం పుక్కల్ల పాలెం తోపాటు పలు సముద్ర తీరాలు నూతన సంవత్సరం సందర్భంగా సందర్శకుల తాకిడితో సముద్రం తీరం జనసంద్రంగా మారింది. గురువారం ఎక్కువ మంది సందర్శకులు సముద్ర తీరానికి చేరుకోవడంతో తీరంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బారువా మెరైన్ పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ రమేష్ ఆదేశాలతో హెడ్ కానిస్టేబుల్ టి ఉమామహేశ్వరరావు, కానిస్టేబుల్స్ శాంతమూర్తి, రవీంద్ర, ప్రకాష్ ఆధ్వర్యంలో బీచ్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

జిల్లా కల్లు గీత శాశ్వత అధ్యక్షులు టెంక గన్నయ్య ఇక లేరు

విశాలాంధ్ర-నరసన్నపేట: మండలంలోని జమ్ము గ్రామానికి చెందిన జిల్లా కల్లు గీత సొసైటీ శాశ్వత అధ్యక్షులు, టెంక గన్నయ్య ఇక లేరు. గత కొన్ని రోజుల నుండి అనారోగ్యానికి గురైన గన్నయ్య శుక్రవారం రాత్రి పన్నెండున్నర గంటలకు మృతి చెందారని కుటుంబ సభ్యులు తెలిపారు. నరసన్నపేట కల్లు గీత సంఘానికి నలభై సంవత్సరాలు అధ్యక్షునిగా పనిచేసి, పలు గీత కార్మికులకు న్యాయం చేశారు. గన్నయ్యకు భార్య, జనార్ధనమ్మ, కుమారులు, టెంక హేమసుందర్, శివకుమార్ ఉన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ శ్రీ శయన సంఘ ప్రతినిధి, టి.వి.చంద్రమోహన్ దేవ్ మాట్లాడుతూ సీనియర్ రాజకీయ నాయకునిగా గన్నయ్య పలు సేవలందించారని, మృతి చెందిన గన్నయ్య ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నానని, అలాగే ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

పర్యావరణ పరిరక్షణతోనే నూతన ఏడాదికి స్వాగతం

- మొక్కలు నాటిన కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని శ్రీకాకుళం జిల్లా కలెక్టరేట్‌లో బుధవారం పండుగ వాతావరణం నెలకొంది. ఆంగ్ల నూతన ఏడాదికి స్వాగతం పలుకుతూ జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌ను పలు శాఖల ఉన్నతాధికారులు తమ సిబ్బందితో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్‌కు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. వేడుకల్లో భాగంగా ఆరాటాలకు పోకుండా పర్యావరణ పరిరక్షణకు కలెక్టర్ ప్రాధాన్యమిచ్చారు. కలెక్టరేట్ ఆవరణలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నూతన కలెక్టరేట్ సముదాయం వద్ద నూతనంగా నిర్మిస్తున్న రహదారికి ఇరువైపులా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్‌తో కలిసి ఆయన మొక్కలు నాటారు. రహదారి సుందరీకరణలో భాగంగా నీడనిచ్చే మొక్కలను నాటి, వాటికి నీరు పోశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతిని కాపాడుకోవడమే మనం భవిష్యత్ తరాలకు ఇచ్చే గొప్ప కానుకని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణను సామాజిక బాధ్యతగా తీసుకోవాలని కోరారు. కొత్త ఏడాదిలో జిల్లాను హరితమయంగా మార్చేందుకు అధికారులు, ప్రజలు నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలల విలీనం ఆలోచన మానుకోవాలి

- పాఠశాలలు మూసేస్తే ఉద్యమిస్తాం: ఎస్టీయూ

విశాలాంధ్ర - ఆమదాలవలస: విద్యార్థులు తక్కువగా ఉన్నారన్న కారణంతో ఇతర పాఠశాలల్లో విలీనం చేయాలని ప్రయత్నిస్తున్నారని, ఈ ఆలోచనను ఉపసంహరించుకోవాలని ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పేడాడ ప్రభాకరరావు, గురువు శ్రీనివాసరావు బుధవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఐదుగురు విద్యార్థులలోపు ఉన్న ప్రాథమిక పాఠశాలలను వేరొక పాఠశాలలో, 30 మందిలోపు విద్యార్థులు గల ఆదర్శ ప్రాథమిక పాఠశాలలను సమీప ప్రాథమికోన్నత లేదా ఉన్నత పాఠశాలలోను, 50 మంది విద్యార్థులలోపు గల ఉన్నత పాఠశాలలను మరో ఉన్నత పాఠశాలలో విలీనం చేయడానికి ప్రతిపాదనలు కోరుతున్నారని, ఇలాంటి ఏకపక్ష నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. రాష్ట్రంలో ఏ ఒక్క పాఠశాలలను మూసివేయమని హామీ ఇచ్చిన ప్రభుత్వం మాట మార్చడం సరికాదన్నారు. ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు అన్న పేరుతో 9,620 ఆదర్శ ప్రాథమిక పాఠశాలలు ఏర్పాటు చేసినప్పటికీ ఇప్పటికీ చాలా పాఠశాలల్లో ఇద్దరు ముగ్గురు ఉపాధ్యాయులతోనే నడుస్తున్నాయని, చాలా ఉన్నత పాఠశాలల్లో కొన్ని సబ్జెక్టులకు బోధించే ఉపాధ్యాయులే లేరని పేర్కొన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై ఆరు నెలలు పూర్తయినా ఇంతవరకు అకడమిక్ ఇనస్ట్రక్టర్లను పూర్తి స్థాయిలో నియమించలేదని, ప్లస్ టు పాఠశాలలు కేవలం 40 శాతం ఉపాధ్యాయులతో బోధన చేయాల్సిన పరిస్థితి ఉందన్నారు. విద్యారంగాన్ని బలోపేతం చేయడంపై ఉపాధ్యాయ సంఘాలతో ప్రభుత్వం చర్చించాలని, బోధనేతర పనిభారం, యాప్‌లను తగ్గించాలని, పదవీ విరమణ వల్ల ఏర్పడిన ఖాళీలను ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నియమించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ సంఘాలతో సమస్యలపై చర్చిస్తామని మంత్రి నారా లోకేశ్ తెలిపినప్పటికీ విద్యా సంవత్సరం ప్రారంభమై ఏడు నెలలు గడిచినప్పటికీ ఇంత వరకు చర్చలకు పిలవలేదన్నారు.

పాఠశాలలు విలీనం చేయాలన్న ఆలోచన విరమించుకుని విద్యార్థుల సంఖ్య పెంచడానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఉపాధ్యాయ సంఘాలతో చర్చించకుండానే ఎలాంటి రాతపూర్వక ఆదేశాలు ఇవ్వకుండా పాఠశాలలను విలీనం చేయాలన్న ఆలోచనను ఉపసంహరించుకోవాలని, బోధనేతర కార్యక్రమాల భారం తగ్గించాలని ఎస్టీయూ నేతలు హెచ్చరించారు.

డైరెక్టర్ రాముకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

రజక సంఘం నాయకులు కెల్లా సత్యం, తమాడ అచ్చన్న, ఎలూదుటి నాగరాజు సలాది అప్పలస్వామి తదితరులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు

విశాలాంధ్ర-రణస్థలం: రాష్ట్ర బీసీ కార్పోరేషన్ డైరెక్టర్ గురజాపు రామును మండల కేంద్రంలోని ఆయన నివాసం వద్ద టీడీపీ కార్యకర్తలు రజక సంఘం నాయకులు గురువారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిట్ట అప్పలనాయుడు గొర్లె. ఈశ్వరరావు. కోరాడ. రమణ కరగాన దుర్గారావు, జోగ సత్యం సోపేటి. రామారావు, దమరసింగి సినిమా మహాలక్ష్మి శీల సురేష్ విజయనగరం

జగనన్న జండా తోనే మన పోరాటం కొనసాగిద్దాం

- టిడిపి నాయకులు ఎన్ని కష్టాలు పెట్టిన..మనకి జగనన్నే శ్రీరామరక్ష
- మనలో ఉన్న ధైర్యాన్ని కోల్పోకుండా ముందుకి కొనసాగుదాం.
- వైసీపీ టెక్కలి నియోజకవర్గ ఇన్చార్జ్ పేరాడ తిలక్

విశాలాంధ్ర-టెక్కలి: మన ఊపిరి ఉన్నంతవరకు జగనన్న జెండాతోనే మన పోరాటం కొనసాగిద్దామని వైసీపీ టెక్కలి నియోజకవర్గ ఇన్చార్జ్ పేరాడ తిలక్ అన్నారు. మండలంలోని స్థానిక వైసిపి పార్టీ కార్యాలయంలో గురువారం నూతన సంవత్సర వేడుకలు వైసీపీ శ్రేణులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తిలక్ మాట్లాడుతూ టిడిపి అరాచకాలను ప్రజలకు అర్థమయ్యేలా అవగాహన కల్పిస్తూ వైసిపి జెండాను ప్రతి ఇంట ఎగరవేయాలని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రతి గ్రామాలలో వైసిపి నాయకులు పై, కార్యకర్తలపై జరుగుతున్న దాడులకు ఏమాత్రం భయపడకుండా ఎదుర్కొంటున్న నాయకులందరికీ జగనన్న అండగా ఉంటాడని తెలిపారు. అనంతరం ముఖ్య నాయకులతో అభిమానులతో కలిసి నూతన సంవత్సరం 2026 లో అడుగుపెడుతున్న సందర్భంగా కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు, నాలుగు మండలాల మండల పార్టీ అధ్యక్షులు, ఎంపిపిలు, జెడ్పీటీసీలు, సర్పంచ్లు, ఎంపీటీసీలు, మండల పార్టీ కార్యవర్గ సభ్యులు, గ్రామ కమిటీల కార్యవర్గ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం

- జనసేన పార్టీ కార్యాలయంలో ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు

విశాలాంధ్ర-టెక్కలి: నియోజకవర్గంలో ఉన్న ప్రతీ కార్యకర్తకు ఏ సమయంలోనైనా అండగా ఉంటామని జనసేన టెక్కలి నియోజకవర్గం ఇన్చార్జ్ కణితి కిరణ్ కుమార్ అన్నారు. మండలంలోని స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో గురువారం న్యూ ఇయర్ వేడుకలను పార్టీ శ్రేణులతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కణితి కిరణ్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. నియోజకవర్గస్థాయిలో ఎలాంటి సమస్యలు ఉన్న తమకు తెలియపరిస్తే వాటిని అధికారులు దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం అయ్యే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. పార్టీ అధినేత మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలను తమ ఆశయాలుగా భావించి పార్టీ ఎదుగుదల కోసం ప్రతి ఒక్కరూ అడుగులు వేయాలని, జనసేన పార్టీలో జనసైనికులుల ఉండడం మనందరం చేసుకున్న అదృష్టమని, మన వెంట ఎప్పుడూ పవన్ కళ్యాణ్ అండ ఉంటుందని కొనియాడారు. అనంతరం జనసైనికులుతో కలిసి కేక్ కటింగ్ చేసి జై జనసేన, జై పవన్ కళ్యాణ్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం ఆయనను ఆదరించి వచ్చిన జనసేన నాయకులకు, కార్యకర్తలకు మరియు స్థానికులకు భోజనాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బీజేపీ అధ్యక్షులు సిరిపురం కు పలువురు శుభాకాంక్షలు

విశాలాంధ్ర - కొత్తూరు : ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని శ్రీకాకుళం జిల్లా బీజేపీ అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు కు పాత పట్నం నియోజకవర్గం నుండి పలువురు నూతన సంత్సర. శుభాకాంక్షలు తెలిపారు పాతపట్నం బీజేపీ క్యాంపు కార్యాలయం లో నూతన సంవత్సరం సందర్భంగా కూటమి నాయకులు, కార్యకర్తలు ఉదయం 8 గంటలనుండి భారీసంఖ్యలో,పెద్ద ఎత్తున చేరుకొని జిల్లా అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా సిరిపురం కార్యాలయం లో నూత. క్యాలెండర్ ఆవిష్కరించి, బీజేపీ శ్రేణులకు, కూటమి నాయకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ నూతన సంవత్సరం అందరికి మంచి జరగాలని ఆకాంక్షించారు.తనను అభినందనలు తెలపడానికి వచ్చి న వారందరికీ మధ్యాన్నం లంచ్ ఏర్పాటు చేశారు

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు: 2026 నూతన సంవత్సర కార్యక్రమం గురువారం ఎంపిపి ఉప్పరపల్లి నీలవేణి ఉదయ్‌కుమార్ ఇంటి దగ్గర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ కార్యకర్తలు భారీ స్థాయిలో వచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నూతన సంవత్సర కేక్‌ను కట్ చేశారు. 2026 సంవత్సర క్యాలెండర్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కుసుమ హేమసుందరరావు, మాజీ సర్పంచ్ భూపతి, రెయ్యి భీమారావు, గణపతి, ఉప్పరపల్లి క్రిష్ణ, వైకుంఠరావులు పాల్గొన్నారు.

ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు

విశాలాంధ్ర -హిరమండలం/పాతపట్నం: గురువారం నియోజకవర్గ కేంద్రం పాతపట్నం లో సందడిగా 2026 సంత్సరం జనవరి 1వ తేది కావడం తో చాలా ఆనందం గా వేడుకలను అర్భాటంగా నెలకొన్నాయి. జిల్లా బీజేపీ అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు ఇంటి వద్ద బీజేపీ శ్రేణులు అధ్యక్షులు ను కలిసి నూతన సంత్సర శు భాకాంక్షలను తెలియజేశారు. అలాగే మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఇంటి వద్ద వైసీపీ నాయకులు కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ని కలిసి నూతన సంత్సరశుభాకాంక్షలు తెలిపారు. అలాగే పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ను టీడీపీ నాయకులు టీడీపీ కార్యకర్తలు కలుసు కొని నూతన సంత్సరశుభాకాంక్షలు తెలిపి వారు ఇచ్చే అల్పాహారం మధ్యాహ్నం భోజనం ను స్వీకరించారు. అలాగే హిర మండలం మేజర్ పంచాయతీ లో హిరమండలం పట్టణ టీడీపీ అధ్యక్షులు డా,, పోతు రాజు శ్రీధర్ ఎంజీఆర్ యువసేన సభ్యులు నూతన సంత్సరవేడుకలనుఘనంగానిర్వహించారు హిరమండలం టీడీపీ నాయకులు లాడే శ్రీకృష్ణ బలరాం సోదరులు కూడా ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. హిర మండలం మాజీ సర్పంచ్ అందవరం అబ్బాయి ఇంటి వద్ద కూడా మండలం లోని ప్రముఖులు అబ్బాయి కి నూతన సంత్సరశుభాకాంక్షలు ను తెలిపారు హిర మండలం అలాగే వైసీపీ నాయకులు అయిన అందవరం వెంకట్ సురేష్ మీసాల రామకృష్ణను కలిసి వైసీపీ శ్రేణులు నూతన సంవత్సరశుభాకాంక్షలు ను తెలియజేశారు న్యూ ఇయర్ వేడుకలు పండగ వాతావరణం వలే చాలా చక్కగా ఆనందం గా అధికారులు ప్రజా ప్రతినిధులు ప్రజలు గడిపారు.

ఆపోటా వార్షిక క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-కవిటి: డి.ఎస్.సి -2018 ఒడియా ఉపాధ్యాయుల ఆర్థిక సహాయంతో రూపొందిన ఆపోటా నూతన సంవత్సరం వార్షిక క్యాలెండర్ ను ప్రభుత్వ విప్, నియోజకవర్గం శాసన సభ్యులు డా. బెందాళం అశోక్ బాబు చేతుల మీదుగా గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తన క్యాంపు కార్యాలయం రామయ్యపుట్టుగలో ఆంగ్ల నూతన సంవత్సర సందర్భంగా ఉత్తరాంధ్ర ఒడియా డి.ఐ. దుర్గాప్రసాద్ చౌధురీ, ఆపోటా రాష్ట్ర అధ్యక్షుడు భాస్కర పాఢీ, ప్రధాన కార్యదర్శి బృందావన్ దోళాయి, ఇచ్చాపురం బాపూజీ పాఠాగార్ అధ్యక్షుడు రఘునాథ గౌడతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయనకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ అశోక్ మాట్లాడుతూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది, సమాజంలో నిరక్షరాస్యతను పారద్రోలి, సమాజంలో వెలుగులు నింపేది ఉపాధ్యాయులని, అన్ని వృత్తుల కన్నా ఉపాధ్యాయ వృత్తి గొప్పదని, సమాజంలో ఎంత గొప్పవారైనా ఉపాధ్యాయుల దగ్గర విద్యను అభ్యసించిన వారేనని, పేద పిల్లలకు ప్రభుత్వం అనేక వసతులు ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తుందని, వాటిని అన్నిటిని పేద పిల్లలకు చేర్చవలసిన పూర్తి బాధ్యత ఉపాధ్యాయుల దేనని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఎక్కువ మంది పిల్లలను నమోదు చేసి పాఠశాలలను అభివృద్ధి కృషి చేయాలని సూచించారు.ఒడియా మాధ్యమం సబ్జెక్టు టీచర్స్ లేని ఉన్నత పాఠశాలలో 24 మంది ఒడియా అకాడమీక్ ఇన్ స్ట్రక్టర్లను నియమించబడిందని అలాగే ఒడియా విద్యా పరమైన సమస్యలు ప్రభుత్వ దృష్టిలో పెట్టి ఒడియా విద్యాభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఒడియా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎంపీ, ఎమ్మెల్యేలకు శుభాకాంక్షల వెల్లువ

విశాలాంధ్ర-రణస్థలం: నూతన సంవత్సరం సందర్భంగా గురువారం కోష్ట శ్రీ కృష్ణ మందిరం సమీపంలో ఏర్పాటు చేసిన వేదిక వద్ద విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, బంటుపల్లి పంచాయతీ పరిధిలో గల నడుకుదిటిపాలెంలో తన ఇంటి వద్ద ఏర్పాటు చేసిన వేదిక వద్ద ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావులకు శుభాకాంక్షలు తెలిపేందుకు ప్రజా ప్రతినిధులు, అధికారులు, రాజకీయ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చారు.

రాష్ట్ర పౌర హక్కుల సంఘం మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పలాస: 20వ రాష్ట్ర పౌర హక్కుల సంఘం మహాసభలను జయప్రదం చేయాలని విప్లవ సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం పలాస మండలం బొడ్డపాడు అమరుల స్మారక భవనం వద్ద గోడపత్రికను పరిష్కరించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ 1970లో ప్రజా ఉద్యమాల పైన ప్రత్యేకించి నక్సలైట్ ఉద్యమ పైన ఆనాటి ప్రభుత్వం (కాంగ్రెస్ హెూం మంత్రి జలగం వెంగళరావు) అమలు చేసిన క్రూర నిర్బంధానికి వ్యతిరేకంగా రాష్ట్రంలో ప్రజాస్వామ్యవాదులు మేధావులు వివిధ రూపాలలో ఆందోళనలు నిర్వహించారు. ఆ నిరసనలను సంఘటతంగా రూపాన్నిస్తూ మహాకవి శ్రీశ్రీ అధ్యక్షతన హైకోర్టు న్యాయమూర్తి ప్రతిపాటి వెంకటేశ్వర్లు తదితర మేధావులతో గుంటూరులో డిసెంబర్ 23 1973 లో పౌర హక్కుల సంఘం పురుడబోసుకున్నది ఆ కొనసాగింపు నేటివరకు రాజ్య హింసకు వ్యతిరేకంగా జీవించే హక్కుకై ప్రజల పక్షాన నిలబడి తన గొంతును వినిపిస్తుందన్నారు. ఐదు దశాబ్దాల పైగా రెండు రాష్ట్రాల్లో దేశంలో ప్రజల హక్కులకే తన కార్యక్రమాలను నిర్వహిస్తూనే ఉందని ఈ సుదీర ప్రయాణంలో విలువైన తన కార్యకర్తలను రాజ్యం ఫాశ వికంగా హత్య చేయించిన అనేక మందిపై అక్రమ కేసులు నిర్బంధాలను ప్రయోగించిన తన కర్తవ్యాన్ని వదిలిపెట్టకుండా నిలబడిందని గుర్తుచేశారు. 68 నుండి ప్రారంభమైన బూటకపు ఎన్కౌంటర్లకు వ్యతిరేకంగా ప్రశ్నిస్తూ వస్తున్నదని అక్కడకే పరిమితం కాకుండా దేశంలో జరుగుతున్న వెనుకబడిన వర్గాలపై అన్ని రకాల హింసలకు, దోపిడీలకు వ్యతిరేకంగా ప్రశ్నిస్తూనే నేడు తన 20వ రాష్ట్ర మహాసభలను నిర్వహించుకోవటానికి సిద్ధపడిందన్నారు. ఎవరి హక్కుల కోసం మరెవ్వరూ గొంతు ఎత్తారో అలాంటి వారి హక్కుల కోసం గొంతు విప్పడమే పౌర హక్కుల సంఘం యొక్క కర్తవ్యమని, మరోవైపు దేశములో సహజ వనరులను సంపదను కార్పొరేట్లకు అప్పచెప్పుతూ ఆదివాసీలను అడవి నుండి తరిమి వేసే కుట్రలను పౌరహక్కుల సంఘం ప్రశ్నిస్తూ ఉన్నదన్నారు. అడ్డుకునే వాళ్లను దేశద్రోహులుగా ముద్ర వేసి భౌతికంగా నిర్మూలిస్తూ కార్పొరేట్లకు అనుగుణంగా ఉన్నదని మరోవైపు కాషాయీకరణ అన్ని రంగాలను ప్రైవేటుపరం చేస్తూ మత విద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్న ఈ సమయంలో ప్రతి ఒక్కరు నిర్బంధాలకు అణిచివేతలకు వ్యతిరేకంగా పాలకులను ప్రశ్నించాల్సిందిగా కోరుతూ పౌర హక్కుల సంఘం 20వ రాష్ట్ర మహాసభలను ప్రజలు ప్రజాస్వామిక వాదులు బుద్ధి జీవులు మహాసభలను విజయవంతం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఆవిష్కరణ సభలో సిపిఐ ఎంఎల్ జిల్లా సహాయక వంకల మాధవరావు సిపిఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర జిల్లా నాయకులు మద్దిల రామారావు కుతం దుష్యంతు సిపిఐఎంఎల్ జనశక్తి నాయకులు కోనేరు రమేష్ ప్రగతశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పోతనపల్లి కుసుమ ఐఫా మహిళా సంఘం నాయకులు ఈశ్వరమ్మ మహిళా సంఘం నాయకులు నాగమణి పి డి ఎస్ యు విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిల వినోద్ దేశభక్తి ప్రజాతంత్ర ఉద్యమం జిల్లా నాయకులు వీరాస్వామి లక్ష్మణ్ రచయిత విజయ్ సింహ అమరుల బంధుమిత్రుల సంఘం జోగి కోదండరావ్ మరియు నారాయణ జగదీష్ అప్పారావు బాలరాజు అప్పయ్య బారికయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు పొందర కృష్ణారావు సేవలుమరువలేనివి

విశాలాంధ్ర-మందస: మందస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయులుగా పనిచేసిన పొందర కృష్ణావు పాఠశాలకు..విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం పాఠశాల అభివృద్ధి కోసం నిరంతరం పని చేసే విద్యార్థుల తల్లిదండ్రులు ప్రజలు మన్ననలను పొందారని పలువురు వక్తలు, ఉపాధ్యాయులు, స్నేహితులు కృష్ణారావు సేవలను కొనియాడారు. బుధవారం ఉద్యోగ విరమణ చేసిన సందర్భంగా పొందర కృష్ణారావు మాస్టారును ఆయన సతీమణి సబిత దంపతులకు బుధవారం పాఠశాల ప్రాంగణంలో ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యా కమిటీ ప్రతినిధులు స్థానిక ప్రముఖులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాట్లాడిన వక్తలు ఉపాధ్యాయ వృత్తికి పాఠశాల విద్యార్థుల విద్యాభివృద్ధికి అంకితభావంతో పనిచేసే పేరు ప్రఖ్యాతులు సంపాదించారని విద్యార్థి దశ నుంచి ఉపాధ్యాయునిగా పనిచేసిన కాలంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు ఆయన చేపట్టారని ప్రజా సమస్యలపై ప్రజల పక్షాన పనిచేసి గుర్తింపు పొందారని అన్నారు. కార్యక్రమంలోచింతాడ సుధా గణపతి ఉపాధ్యాయులు మల్లీ కార్జునారావు ఎస్ గణేశ్వర రావు దుర్గాప్రసాద్ పాణిగ్రాహి సురేష్ చంద్ర పండ సత్యనారాయణ సుశాంత్ కుమార్ రౌలో రామచంద్ర పాణిగ్రాహి గున్న గంగాధరరావు న్యాయవాది చింతాడ ఏకాంబరం రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు గుంట కేశవరావు కొర్ల పాపారావు వాయిల పల్లి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

ఆపస్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-కవిటి: ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) వారు ఏర్పాటు చసిన డైరీ, క్యాలెండర్‌ను ఎంఎల్సి నర్సు రామారావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ మేరకు గురువారం ఆయన క్యాంపు కార్యాలయం కొత్తపుట్టుగ వద్ద డైరీ, క్యాలెండర్‌ను ప్రారంభించారు. ఆపస్ నూతన డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ ఆపస్ నూతన డైరీ, క్యాలెండర్‌ను మండల విద్యాశాఖ అధికారులు ధనుంజయ మజ్జి,సనపల. రామకృష్ణ చేతుల మీదుగా బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కీలు సోమేశ్వరరావు, ఆపస్ నాయకులు అనిల్ కుమార్, తశంకరం, సోమేశ్వరరావు, వెంకటరమణ లోకనాథం, సుందర్ రావు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.